10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 27 డిసెంబర్ 2024 పేజీలు 8






- తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్
- ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స
- పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

# ఇక సెలవు..!

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా పదవులకే వన్నె తెచ్చిన మన్మోహన్





-2లో

హైదరాబాద్ పెన్ పవర్: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఇవాళ రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన ఆయన... పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. మన్మోహన్ వయసు 92 సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అయిన మన్మోహన్ 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా వ్యవహరించి యూపీఏ-1, యూపీఏ-2 ప్రభుత్వాలను నడిపించారు. 13వ భారత ప్రధానిగా వ్యవహరించిన మన్మోహన్ సింగ్... దేశంలోని గొప్ప ఆర్థికవేత్తల్లో ఒకరిగా పేరుపొందారు. దేశంలో అనేక ఆర్థిక సంస్కరణల రూపకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. 1982-85 మధ్య కాలంలో ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ గా వ్యవహరించారు. మన్మోహన్ సింగ్ దేశ విభజనకు ముందు పాకిస్థాన్ లో 1932 సెప్టెంబరు 26న జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్ కు వచ్చేసింది. మన్మోహన్ సింగ్ కు భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు (ఉపీందర్, దమన్, అమృత్ సింగ్) ఉన్నారు.

### కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ విరాళాలు...

# మొదటి స్థానంలో బీజేపీ



- 2023-24లో బీజేపీకి 2,244 కోట్ల విరాళాలు
- కాంగ్రెస్‌కు రూ.289 కోట్లు, బీఆర్ఎస్‌కు రూ.580 విరాళాలు
- బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, వైసీపీకి అత్యధికంగా విరాళం ఇచ్చిన ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్


-2 లో

# హైదరాబాద్‌లో మోస్తరు వర్షం...

### అధిక చలి కారణంగా బయటకు రాలేకపోతున్న జనం!

- వర్షంతో మరింత చల్లగా మారిన హైదరాబాద్ వాతావరణం
- సికింద్రాబాద్, బంజారాహిల్స్, కోఠి తదితర ప్రాంతాల్లో వర్షం
- తెలంగాణలోని పలు జిల్లాల్లోను వర్షం, పెరిగిన చలి

-2 లో



# ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా పదవులకే వన్నె తెచ్చిన మన్మోహన్







**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మన్మోహన్ మృతి పట్ల యావత్తు దేశం దిగ్భ్రాంతికి గురైంది. 33 ఏళ్ల క్రితం 1991లో ఆయన రాజ్యసభకు ఎన్నిక కావడం ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. అనంతరం పీవీ నరసింహారావు కేబినెట్ లో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు.

దశాబ్దాల పాటు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన మన్మోహన్ సింగ్.. రెండు సార్లు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా ఉన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయంలో 1991నుంచి 1996 వరకు ఆర్థిక మంత్రిగా అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. సంక్షోభంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను తన వ్యూహచతురతతో గాడిన పెట్టారు. ఐదుసార్లు రాజ్య సభ్యుడిగా పనిచేసిన మన్మోహన్ సింగ్.. 1987లో భారత ప్రతిష్టాత్మక అవార్డు పద్మ విభూషన్ అందుకున్నారు.

క్లిష్టమైన పరిస్థితుల మధ్య యూపీఏ 1, యూపీఏ 2 ప్రభుత్వాలకు సారథ్యం వహించారు. ఆయన ఆర్థిక విధానాలు దేశాభివృద్ధికి ఎంతో దోహదం చేశాయి. ప్రధాని కాకముందు 1991 జూన్ లో పీవీ నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు. ఈ ఏడాది రాజ్యసభ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. ఆయన హయాంలో గణనీయమైన జీడీపీ వృద్ధిరేటు నమోదుకాగా.. దేశంలో పేదరికం తగ్గుముఖంపట్టింది.

### కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ విరాళాలు...

## మొదటి స్థానంలో బీజేపీ

**హైదరాబాద్ పెన్ పవర్:** 2023–24 సంవత్సరంలో పార్టీలకు ఇచ్చిన డొనేషన్లలో తెలంగాణలోని ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ జాతీయ పార్టీ కాంగ్రెస్‌ను దాటవేసింది. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌కు రూ.580 కోట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి కేవలం రూ.289 కోట్ల విరాళాలు వచ్చాయి. డొనేషన్లలో రూ.2,244 కోట్లతో బీజేపీ అగ్రస్థానంలో నిలిచింది. రూ.20 వేలు అంతకంటే ఎక్కువ మొత్తంలో విరాళాల రూపంలో ఈ మొత్తం వచ్చింది.అంతకుముందు ఏడాది కాంగ్రెస్ పార్టీకి రూ.79.9 కోట్లు మాత్రమే వచ్చాయి. గత సంవత్సరం బీజేపీకి రూ.776.82 కోట్ల విరాళాలు వచ్చాయి. అంటే, అంతకుముందు ఏడాదితో పోలిస్తే బీజేపీకి ఈసారి దాదాపు మూడు రెట్లు ఎక్కువగా విరాళాలు వచ్చాయి. ఈ ఏడాది ఏపీలో టీడీపీకి రూ.100 కోట్ల విరాళాలు వచ్చాయి.

ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం... బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అత్యధికంగా విరాళాలు ఇచ్చింది ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ బీజేపీకి రూ.723 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.156 కోట్లు ఇచ్చింది. ఇదే ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ బీఆర్ఎస్‌కు రూ.85 కోట్లు, ఏపీలోని వైసీపీకి రూ.62.5 కోట్లు ఇచ్చింది. అయితే ఈ రెండు పార్టీలు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం దక్కించుకోలేకపోయాయి.

2023–24 సంవత్సరానికి గాను ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.11.1 కోట్లు, సీపీఎం రూ.7.6 కోట్లు విరాళాల రూపంలో అందుకున్నాయి.

## హైదరాబాద్‌లో మోస్తరు వర్షం... అధిక చలి కారణంగా బయటకు రాలేకపోతున్న జనం!

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో గురువారం నాడు మోస్తరు వర్షం కురిసింది. హఠాత్తుగా కురిసిన వర్షంతో హైదరాబాద్‌లో వాతావరణం మరింత చల్లగా మారిపోయింది. పని మీద బయటకు వచ్చినవారు, ఇంటికి వెళుతున్న వారు వర్షం కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.సికింద్రాబాద్, తిరుమలగిరి, బంజారాహిల్స్, జుబ్లీహిల్స్, బోరబండ, కూకట్‌పల్లి, కోఠి, హబ్సిగూడ, తార్నాక, నాంపల్లి, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి తోడు చలి తీవ్రత పెరగడంతో చాలామంది ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఇబ్బందిపడుతున్నారు.

ఆకాశం మేఘావృతమవుతుందని, పొగమంచు, తేలికపాటి వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ ముందుగానే అంచనా వెలువరించింది. ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల నుంచి 25 డిగ్రీల మధ్య ఉండవచ్చని తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

### అల్లు అర్జున్ పై నాకెందుకు

## కోపం ఉంటుంది?

అల్లు అర్జున్, రామ్ చరణ్ ఇద్దరూ చిన్నప్పటి నుంచి తెలుసన్న రేవంత్

ఇద్దరూ తనతో కలిసి తిరిగిన వారే అని వ్యాఖ్య

అందరూ చట్ట ప్రకారం వ్యవహరించాలనేదే తన విధానమన్న సీఎం



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అల్లు అర్జున్ ప్రస్తావన రావడంతో రేవంత్ రెడ్డి స్పందించారు. అల్లు అర్జున్ పై తనకు కోపం ఎందుకుంటుందని ఆయన ప్రశ్నించారు. అల్లు అర్జున్, రామ్ చరణ్ ఇద్దరూ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు. వారిద్దరూ తనతో కలిసి తిరిగిన వారే అని అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ... అందరూ చట్ట ప్రకారం వ్యవహరించాలనేది తన విధానమని చెప్పారు. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ కు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సినీ పరిశ్రమకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో చేశాయని... ఆ వారసత్వాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఐటీ, ఫార్మా మాదిరే సినీ పరిశ్రమను కూడా ప్రోత్సహిస్తామని తెలపారు.

# హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది మా డ్రీమ్: సురేష్ బాబు





**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖులు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం వాడీవేడిగా జరుగుతోంది. సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట ఘటనను సీఎం రేవంత్ రెడ్డి సినీ ప్రముఖులకు స్క్రీన్‌పై చూపించినట్లు తెలుస్తోంది. తొక్కిసలాటలో మహిళ చనిపోవడం, ఆమె కొడుకు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా.. సినీ ప్రముఖులు పరామర్శించకపోగా, అల్లు అర్జున్ ఇంటికి క్యూ కట్టిన విషయమూ చర్చకు వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో ఈ సమావేశానికి హాజరైన సినీ ఇండస్ట్రీ పెద్దలు ప్రభుత్వానికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందన్న నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు.. ప్రభుత్వ సాయంతోనే గతంలో సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్‌కి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది తమ డ్రీమ్ అని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలన్నారు.

**మహిళ చనిపోవడం మమ్మల్ని బాధించింది: త్రివిక్రమ్, మురలీమోపడాన్**

ఇదే సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్ త్రివిక్రమ్, సీనియర్ నటులు మురళీమోహన్.. సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో మహిళ ప్రాణాలు కోల్పోవడం తమను బాధించిందని అన్నారు. ఎలక్షన్ రిజల్ట్ లాగే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుందని మురళీమోహన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు.

# జనగణనతో పాటే కులగణన.. సీఎం రేవంత్ ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఆమోదం




**హైదరాబాద్ పెన్ పవర్:**త్వరలో పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగే చాన్స్ ఉన్నందున.. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాదిలో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అందువల్ల ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలన్నారు. నియోజక వర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. కర్ణాటకలోని బెల్గావీలో జరుగుతోన్న సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్ మాట్లాడారు.

చట్ట సభలలో మహిళ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చిన క్రమంలో ఆ బిల్లుపై ఎక్కువగా ప్రచారం చేయాలన్నారు. బీజేపీ మహిళ బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు రేవంత్. కులగణన తెలంగాణలో దేశంలోనే మార్గదర్శిగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జన గణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలన్నారు. ఈ విషయంలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపాలని రేవంత్ రెడ్డి సూచించగా రేవంత్ రెడ్డి ప్రతిపాదనను సిడబ్ల్యుసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించింది .

# పోలీస్ స్టేషన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆ పార్టీ నేతలు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు పరామర్శించారు. విధులను అడ్డుకున్న కేసులో ఈరోజు ఉదయం ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం కోర్టులో హాజరుపరిచారు.పోలీసుల విధులను అడ్డుకున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై ఇటీవల కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఆయనను మూడుసార్లు విచారణకు పిలిచారు. ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో పోలీసులు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు.మాసాబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరి చారు. శ్రీనివాస్‌ను కోర్టుకు తరలించే క్రమంలో పోలీసు వాహనాన్ని బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.

# సంపూర్ణత అభియాన్ స్కీం.. తెలంగాణలో 10 బ్లాకులు ఎంపిక : కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ వ్యాప్తంగా 112 జిల్లాల్లో 500 ( మండలాలు) బ్లాక్ లను కేంద్రం గుర్తించిందన్నారు బండి సంజయ్. నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం 'సంపూర్ణత అభియాన్' స్కీం ను తీసుకొచ్చిందన్నారు. దీనిలో భాగంగా దేశంలోని 500 బ్లాక్ లలో తెలంగాణలో పది బ్లాకులను( మండలాలను) కేంద్రం గుర్తించిందన్నారు.

ఇందులో నారాయణపేట జిల్లాలోని నర్వ మండలానికి చోటు దక్కగా.. ఈ మండలంలోని పాతర్‌చెడ్, రాయికోడ్ గ్రామాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, ప్రణాళిక శాఖ, భూగర్భ జల శాఖ డెవలప్ మెంట్‌పై ఫోకస్ పెట్టిందన్నారు. ఈ మండలాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకే కేంద్ర మంత్రులు పర్యటిస్తున్నారని చెప్పారు. నీతి ఆయుగ్ ద్వారా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు ఈ మండలాలకు వస్తున్నాయని చెప్పారు. కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా ప్రజల సమస్యలను వినడానికి తాము వచ్చామన్నారు బండి సంజయ్. పాఠశాలలకు, హెల్త్ సెంటర్లకు, అంగన్ వాడీ భవనాలకి గ్రామాల్లో ప్రత్యేకమైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నాయన్నారు. ఇవన్నీ సక్రమంగా ప్రజలకు అందుతున్నాయా లేదా దానిపై అధికారులతో సమీక్షిస్తామన్నారు బండి సంజయ్. నీతి ఆయుగ్ ద్వారా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా.. ములుగు జిల్లా, నారాయణపేట, గద్వాల్ ఇలా పలు జిల్లాల్లో పర్యటిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి చెందిన మండలాలతో దీటుగా ఈ మండలాలను అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని బండి సంజయ్ అన్నారు.

## కులగణనతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తయ్: మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:**కులగణన చేయాలన్న రాహుల్ ఆలోచనతో దేశంలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ అన్నారు. ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బీజేపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదన్నారు. కర్ణాటకలో సీడబ్ల్యూసీ సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెల్లామ్ లో మహాత్మా గాంధీని సిడబ్ల్యుసి ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నుకుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గాంధీని ఆచరిస్తారని అందుకు ఆయన చెప్పిన సిద్ధాంతాలు, విధానాలే కారణమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రారంభించిందని, తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు మహేశ్ కుమార్. తెలంగాణ కులగణన అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి సర్వే చేయడం జరిగిందని, ఇప్పటికే 90 శాతం కులగణన పూర్తయిందని అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయలని చూస్తుందని ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాలని సూచించారు మహేశ్ కుమార్ .

## రేవంత్ రెడ్డికి కీలక ప్రతిపాదనలు చేసిన నాగార్జున

### సీఎం రేవంత్ తో సినీ ప్రముఖుల సమావేశం

### వరల్డ్ సినిమాకి హైదరాబాద్ కేపిటల్ కావాలన్న నాగార్జున

### ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ గా హైదరాబాద్ ఉండాలన్న నాగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ సమస్యలను వివరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖులు సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ముందు సినీ పెద్దలు కొన్ని ప్రతిపాదనలు ఉంచారు.హీరో అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం క్యాపిటల్ ఇన్సెంటివ్ ఇస్తే... తెలుగు సినీ పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని ప్రతిపాదించారు. హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలనేది తమ కోరిక అని అన్నారు. ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ గా హైదరాబాద్ ఉండాలని చెప్పారు. యూనివర్సల్ లెవెల్ లో స్టూడియో సెటప్ ఉండాలని అన్నారు. నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వాల మద్దతుతో సినీ పరిశ్రమ మద్రాస్ నుంచి హైదరాబాద్ కు వచ్చిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై నమ్మకముందని తెలిపారు. అమెజాన్, నెట్ ఫ్లిక్స్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేపిటల్ కావాలని ఆకాంక్షించారు.

# సీఎం మీటింగ్ లో జరగనివి కూడా జరిగినట్టు వార్తలు వేస్తున్నారు: దిల్ రాజు

- సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖుల సమావేశం
- బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఇక కుదరని రేవంత్ అన్నట్టు వార్తలు
- పోలీసులు తొక్కిసలాట వీడియోలు వేసి చూపించినట్టు కథనాలు
- ఈ కథనాలను ఖండించిన దిల్ రాజు
- సీఎంతో సమావేశంలో ఎక్కడా నెగెటివిటీ లేదని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో తెలుగు చిత్ర పరిశ్రమ పెద్దల సమావేశంపై మీడియాలో వస్తున్న కొన్ని కథనాల పట్ల ప్రముఖ నిర్మాత, ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంతో భేటీ అయిన తరువాత పలు మాధ్యమాల్లో ఫేక్ వార్తలు ప్రసారం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మీటింగ్ లో అసలు జరగనివి కూడా జరిగినట్టు వార్తలు వేస్తున్నారని దిల్ రాజు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో మీటింగ్ చాలా బాగా జరిగిందని, 0.5 పర్సెంట్ కూడా నెగెటివిటీ లేదని స్పష్టం చేశారు. ఆయన తెలుగు సినీ ఇండస్ట్రీ పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని వివరించారు. “ఇవాళ్టి సమావేశంలో బెనిఫిట్ షోలు, టిక్కెట్ రేట్ల గురించి అసలు టాపిక్కే రాలేదు. ద
పోలీసులు సంధ్య థియేటర్ దగ్గర జరిగిన వీడియోలు మాకు ప్రదర్శించలేదు. బౌన్సర్స్ విషయాన్ని మాకు డీజీపీ చెప్పారు. ప్రతిదీ జవాబుదారీతనంతో ఉండాలి అని డీజీపీ సూచించారు. హాలీవుడ్ సినిమాలు కూడా హైదరాబాద్ లో షూటింగ్ జరిపేలా అభివృద్ధి చేద్దాం ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ కు ఐటీ, ఫార్మా రంగాలు ఎంత కీలకమో సినీ పరిశ్రమ కూడా అంతే కీలకంగా భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో సెలబ్రిటీలు పాల్గొనాలి అని చెప్పారు. అలాగే, గద్దర్ అవార్డుల కార్యక్రమం %ఖీణజ% తో అనుసంధానంగా జరగాలి అని చెప్పారు.
సీఎం గారు చిత్ర పరిశ్రమ భవిష్యత్తు కోసం తన సలహాలు, సూచనలను పంచుకున్నారు. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మేము ఆయనిచ్చిన సలహాలు,సూచనలపై దృష్టి పెడతాం. తదుపరి సమావేశంలో వివరణాత్మక ప్రతిపాదనను ఆయన ముందు ఉంచతాం” అని అన్నారు.

# పోలీసుల అదుపులోకి బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

- ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్న మాసబ్‌ట్యాంక్ పోలీసులు
- గతంలో ఆయనపై పోలీసుల విధుల అడ్డగింతపై బంజారా హిల్స్ లో కేసు
- ఈ కేసు విచారణ నిమిత్తం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన ఇంటికి వెళ్లిన పోలీసులు
- ఇంటి తలుపులు తెరవని ఎర్రోళ్ల శ్రీనివాస్
- ఆయన ఇంటికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు.. పోలీసులతో వాగ్వాదం




**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మాసబ్‌ట్యాంక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో ఆయనపై పోలీసుల విధుల అడ్డగింతపై బంజారా హిల్స్ లో కేసు నమోదైంది. ఈ కేసు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని శ్రీనివాస్ నివాసానికి వెళ్లారు. కానీ, ఆయన తలుపులు తెరవలేదు. శ్రీనివాస్ ఇంటికి పోలీసులు వచ్చారనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా ఆయన ఇంటికి చేరుకున్నారు. అనంతరం వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దాంతో శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, పోలీసుల విధుల అడ్డగింతపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు మరికొంత మందిపై గతంలో కేసు నమోదైంది. ఈ కేసును మాసబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఉంటుంది... సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్!

**టాలీవుడ్ సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**

**ఈ సమావేశంపై 'ఎక్స్' వేదికగా సీఎం స్పెషల్ పోస్ట్**

**సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారం ఉంటుందని భరోసా**






**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. దాదాపు రెండున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో... పరిశ్రమలో తీసుకోవాల్సిన పలు చర్యలపై ముఖ్యమంత్రి సినీ పెద్దలకు దిశా నిర్దేశం చేశారు.
ఈ సమావేశం ముగిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్ వేదికగా) ఒక పోస్టు పెట్టారు. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులతో భేటీ కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు.
ఈ భేటీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు సీఎం ట్వీట్ చేశారు.

# సినిమా వాళ్లకు వీడియోలు చూపించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో హీరో అల్లు అర్జున్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బన్నీ ఒక రాత్రి చంచల్ గూడ జైల్లో కూడా గడిపారు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ అరెస్ట్ ను కొందరు సినీ, రాజకీయ ప్రముఖులు తప్పుపట్టారు. తొక్కిసలాటకు అల్లు అర్జున్ బాధ్యుడు కాదని కొందరు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు చిక్కడపల్లి పోలీసులు వీడియోలు చూపించినట్టు సమాచారం. సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిందనే వీడియోలను చూపించినట్టు తెలుస్తోంది.

# తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఛార్మీ



- టాలీవుడ్ పెద్దలతో తెలంగాణ సీఎం రేవంత్ భేటీ
- తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తోందన్న ఛార్మీ
- వారి విజనరీ నాయకత్వం అభినందనీయం అంటూ ట్వీట్
- కలసికట్టుగా చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేద్దామంటూ పిలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ సినీ ప్రముఖులతో తెలంగాణ ప్రభుత్వ పెద్దలు సమావేశం కావడం పట్ల ప్రముఖ నటి, నిర్మాత ఛార్మీ కౌర్ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి
హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ట్వీట్ చేశారు. వారి విజనరీ నాయకత్వం, చిత్ర పరిశ్రమ పట్ల వారి స్థిరమైన నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. "ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సినీ పరిశ్రమకు, సమాజానికి లబ్ధి చేకూర్చే సంక్షేమ కార్యక్రమాల పట్ల చైతన్యం
కలిగించేందుకు మనస్ఫూర్తిగా తోడ్పాటు అందిస్తాను. కీలకమైన సామాజిక సమస్యలపై అవగాహన కలిగించేందుకు కట్టుబడి ఉంటాను. చిత్ర పరిశ్రమ ఉజ్వల భవిష్యత్తుకు కలసికట్టుగా కృషి చేద్దాం" అని ఛార్మీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## ఆ ఇద్దరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల చావుకు ఆ డాక్టర్ కొడుకే కారణం



**హైదరాబాద్ పెన్ పవర్:**నానక్ రామ్ గూడలో డిసెంబర్ 23 న కారు ఆక్సిడెంట్ లో గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి వెంకట్ రామ్ రెడ్డి ఇవాళ (డిసెంబర్ 26)మృతి చెందాడు. ప్రమాదం రోజు మృతుడు వెంకటరామిరెడ్డి స్నేహితురాలు సాఫ్ట్ వేర్ శివాని స్పాట్ లోనే మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల మృతికి కారణం అయిన నిందితుడు శ్రీ కలష్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నానక్ రామ్ గూడ సర్వీస్ రోడ్డులో డిసెంబర్ 23న తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో బైక్ పై వెళ్తున్న ఇద్దరిని వెనక నుండి వచ్చిన స్కోడా కారు ఢీ కొట్టింది. స్కోడా కారులో శ్రీ కలాశ్ తో పాటు మరో ఇద్దరు ప్రయానిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. నిందితుడు శ్రీ కలాశ్ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ డాక్టర్ కుమారుడని తెలిపారు పోలీసులు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా ప్రమాదం జరిగిన సమయంలో శ్రీకలాష్ మద్యపానం సేవించలేదని తెలిపారు రాయదుర్గం పోలీసులు....

## బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు అనేవి చిన్న విషయాలు: దిల్ రాజు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో తెలుగు సినీ ప్రముఖుల భేటీ అనంతరం ప్రముఖ నిర్మాత, ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. తమ లక్ష్యం సినీ పరిశ్రమ అభివృద్ధి మాత్రమే అని... బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు అనేవి చిన్న విషయాలని స్పష్టం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య దూరం పెరుగుతోందనేది ఒక అపోహ మాత్రమేనని అన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు అన్ని వర్గాల గౌరవం అందుతోందని తెలిపారు. హైదరాబాదులో అన్ని భాషల చిత్రాల షూటింగులు జరగాలని, హాలీవుడ్ సినిమా షూటింగుల స్థాయిలో నగరంలో వసతులు ఉండాలని సీఎం కోరుతున్నారని దిల్ రాజు వెల్లడించారు. సినీ పరిశ్రమకు హైదరాబాదు నగరం హబ్ గా తయారు కావాలన్నారని వివరించారు. సినీ పరిశ్రమ పాజిటివ్ దృక్పథంతో పనిచేయాలని సూచించారని తెలిపారు.
డ్రగ్స్ కట్టడి విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని దిల్ రాజు పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమకు అందించాల్సిన భద్రతపై ముఖ్యమంత్రి రాష్ట్ర డీజీపీతో చర్చించారని వెల్లడించారు. ముఖ్యమంత్రితో మరోసారి సమావేశం అవుతామని తెలిపారు.

## అమెరికాలో హెల్త్ ఎమర్జెన్సీ: 32వేలమంది పిల్లలకు కోరింత దగ్గు..10ఏళ్లల్లోనే ఇది హయ్యెస్ట్ కేసులు




హైదరాబాద్ పెన్ పవర్:అమెరికాలో హెల్త్ ఎమర్జెన్సీ..ప్రమాదకర స్థాయిలో పిల్లల్లో కోరింత దగ్గు..10యేళ్లలో ఎప్పుడు చూడని కోరింత దగ్గు కేసులు..కేవలం12 వారాల్లో రెట్టింపు అయిన కేసులు.. సెప్టెంబర్ లో 14వేలున్న కేసులు..డిసెంబర్ 14 నాటికి 32వేలు పెరిగాయి.యునైటెడ్ స్టేట్స్ లో కోరింత దగ్గు కేసులు దశాబ్ద గరిష్ట స్థాయికి చేరాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జజఙ%) నుంచి రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 14 నాటికి యూఎస్ లో 32వేల కంటే ఎక్కువ కోరింత దగ్గు కేసులు నమోదు అయ్యాయి. గత 12 వారాల్లో కేసులు సంఖ్య రెట్టింపు అయ్యింది. సెప్టెంబర్ 15 వరకు 14వేల కేసులు నమోదు కాగా డిసెంబర్14 వరకు 32వేల136 కి చేరింది. 2023 సెప్టెంబర్ లో 6వేల514 కేసులు నమోదు అయ్యాయి.20 24లో అదే సమయంలో కోరింత దగ్గు కేసులు ఆరు రెట్లు పెరిగాయి. వ్యాక్సినేషన్ రేటు తక్కువగా ఉండటం, టెస్టులు తక్కువగా ఉండటం, వ్యాక్సిన్లు పనిచేయకపోవడం వంటివి కోరింత దగ్గు కేసులు పెరుగుదలకు కారణం. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో %జజఙ% కీలక ప్రకటన చేసింది. ప్రతి ఒక్కరు కోరింత దగ్గు టీకా తీసుకోవాలని సిఫారసు చేసింది.. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల కలిగే బ్యాక్టీరియా నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చని తెలిపింది.

## సీఎం రేవంత్ రెడ్డితో భేటీకి హాజరుకాని చిరంజీవి.. కారణం ఇదే!



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ ప్రముఖుల సమావేశం ప్రారంభమయింది. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఈ సమావేశం కొనసాగుతోంది. ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. సినీ పరిశ్రమ తరఫున మెగాస్టార్ చిరంజీవి హాజరవుతారని ప్రచారం జరిగింది. అయితే, ఆయన ఈ సమావేశానికి హాజరు కాలేదు. చిరంజీవి ఎందుకు రాలేదనే అంశం చర్చనీయాంశంగా మారింది. అయితే, హైదరాబాద్ లో లేకపోవడం వల్లే సమావేశానికి చిరంజీవి రాలేకపోయారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉన్నట్టు సమాచారం. సినీ ఇండస్ట్రీ నుంచి నాగార్జున, వెంకటేశ్, దిల్ రాజు, మురళీమోహన్, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్, దగ్గుబాటి సురేశ్ బాబు, వరుణ్ తేజ్, కిరణ్ అబ్బవరం, నితిన్, శివ బాలాజీ, త్రివిక్రమ్ శ్రీనివాస్, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, బాబీ, వంశీ పైడిపల్లి, ప్రశాంత్ వర్మ, పలువురు నిర్మాతలు, 'మా' అసోసియేషన్, ఫిల్మ్ ఫెడరేషన్ కు చెందిన పలువురు ప్రతినిధులు హాజరయ్యారు.

# మందు బాబులకు సవాల్.. బ్రాండ్ ఏదో చెప్పడంలో మనుషులను మించిపోయిన ఏఐ




హైదరాబాద్ పెన్ పవర్:మీకు మందు తాగే అలవాటు ఉందా.. రెగ్యులర్ గా మందు తాగేవారే అయితే.. బ్రాండ్ చూడకుండా టేస్ట్ చూసి అది ఏ బ్రాండో చెప్పగలరా..? మనం చెప్పగలమో లేదో కానీ.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆ పని చేస్తుంది. అవును మీరు విన్నది నిజం. ఇప్పటి వరకు ఇన్ఫర్మేషన్ విషయంలోనే అడ్వాన్స్ గా ఆలోచిస్తుందని ప్రపంచం అంతా నమ్ముతోంది. కానీ లేటెస్ట్ గా మరో రికార్డు సృష్టించింది కృత్రిమ మేధ ఇటీవల కృత్రిమ మేధను ఉపయోగించి విస్కీ ఎక్కడ తయారు చేశారు.. అందులో ఏమేం ఇంగ్రిడియెంట్స్ ఉన్నాయో తెలుసుకున్నారు. యూఎస్, స్కాట్ లాండ్ లో తయారు చేసిన విస్కీ సాంపుల్స్ ను ఏఐతో టెస్ట్ చేయించగా అది ఎక్కడ తయారయ్యిందో చెప్పేసిందట. అంటే ఆ విస్కీలలో వాడే ముడిపదార్థాల ఆధారంగా అది రిలీజ్ చేసే స్మెల్, టేస్ట్ తదితర అంశాల ఆధారంగా ఏఐ అది ఎక్కడ తయారయిందో చెప్పేసిందట. రెగ్యులర్ గా తాగే మనమే ఏ బ్రాండ్ ఎక్కడ చేశారో చెప్పలేం.. ఏఐ మాత్రం ఇట్టే పసిగట్టేస్తోంది.

అదే విధంగా విస్కీ తయారీలో ఏ పదార్థాలను ఎంత మోతాదులో కలపాలో ఎక్స్ పర్ట్స్ కంటే బాగా చెప్పేస్తోందట. అందులో కలిసి ఉన్న అణువుల కలయికను బట్టి ఏది ఎక్కువైందీ, ఏది తక్కువైందీ అన్నీ చెప్పేసిందట. సేమ్ బ్రాండ్ కు సంబంధించీ వివిధ ఫ్లేవర్స్ తో కూడాని విస్కీలను తయారు చేసేందుకు చాలా ఉపయోగపడుతుందని విశ్లేషకులు అంటున్నారు. స్మెల్, ఫ్లేవర్ చూసి అందులో ఎంత మోతాదులో ఏమేం ఉన్నాయి.. ఇంకా యాడ్ చేయాల్సినవి ఏంటని చెప్పడం అంత తేలిక కాదు. అందులో వినియోగించే వివిధ పదార్థాలు కలిసిపోయిన తర్వాత డిఫరెంట్ ఫ్లేవర్ వస్తుంటాయి. అదే విధంగా కొన్ని కెమికల్స్ కలయిక వలన వాసన సరిగ్గా గుర్తు పట్టడానికి మనిషి నాసికా రంధ్రాలు కూడా అంత ఎక్జాట్ గా పనిచేయవు. అలాంటిది.. ఒక మెషీన్ లేదా టెక్నాలజీపై పనిచేసే ఏఐ దీనిని గుర్తించడం మామూలు విషయం కాదని చెబుతున్నారు.

ఇటీవల అమెరికా, స్కాట్ లాండ్ కు చెందిన 16 రకాల విస్కీలకు సంబంధించిన ఫ్లేవర్స్ ను ఏఐకి చూపించి ట్రైన్ చేయించారట. జాక్ డేనియల్స్, మేకర్స్ మార్క్ లాంటి టాప్ బ్రాండ్స్ కు సంబంధించిన ఫార్ములా గురించి ట్రైన్ చేశారంట. అయితే ఇందులో కొన్ని ఆల్గారిథమ్స్ కు సంబంధించి 90 శాతం అక్యురేట్ గా ఫార్ములా మిక్సింగ్ చేసిందట. అలాగే ఇంకా బెటర్ ప్రొడక్టివిటీ కోసం బెస్ట్ కాంపోజిషన్ ను సజ్జెస్ట్ చేసిందని పరిశోధకులు చెబుతున్నారు.

# హైదరాబాద్ మార్కెట్లోకి ఐశ్వర్య బియ్యం




హైదరాబాద్ పెన్ పవర్:ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో శ్రీ ఐశ్వర్య సంస్థ హైదరాబాద్ మార్కెట్లోకి మూడు రకాల బియ్యం ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువచ్చింది. సోమాజిగూడ లోని పార్క్ హోటల్ లో సంస్థ బ్రాండ్ అంబాసిడర్ యాంకర్ సుమ ఉత్పత్తులను సంస్థ ఎండి శ్రీధర్ ఎస్ బిఐ ఏజీఎం శ్రీనివాస్ రాఘవన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు ప్రధాన ఆహారమైన అన్నంను ఆరోగ్యకరంగా అందించడం లక్ష్యంగా తమ ఉత్పత్తులను తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇందులో బాలింత బియ్యం శిశువుకు జన్మనిచ్చిన మాతృమూర్తికి పూర్తి ఆరోగ్యాన్నిచ్చే బియ్యమని చెప్పారు.

%18 నెలల పాటు నిల్వ ఉంచి ప్రత్యేక ప్రాసెసింగ్ ద్వారా ఈ బియ్యాన్ని మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు శ్రీనివాస్ రాఘవన్ చెప్పారు. షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో షుగర్ నియంత్రించడంతో పాటు భవిష్యత్తులో షుగర్ బారిన పడకుండా ఉండేందుకు లో గ్లైసమిక్ ఇండెక్స్ (జిఐ) బియ్యాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.

పెళ్లిళ్లతో పాటు పలు రకాల శుభకార్యాల కోసం ప్రత్యేక బియ్యాన్ని మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ మూడు రకాల ఉత్పత్తులు వ్యాపార దూరంతో కాకుండా ప్రజలకు మంచి ఆరోగ్యంతో పాటు ఆనందాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో తీసుకొచ్చామని శ్రీధర్ చెప్పారు. త్వరలోనే భారీ షాపింగ్ మాల్స్ తో పాటు అన్ని రకాల షాపులలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఈ కామర్స్ వెబ్సైట్లో ద్వారా కూడా తమ ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చునని తెలిపారు.

# సికింద్రాబాద్ - ముజాఫర్‌పూర్ మధ్య వీక్లీ స్పెషల్ ట్రైన్




**హైదరాబాద్ పెన్ పవర్:**రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్. సికింద్రాబాద్ నుంచి ముజఫర్ పూర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. హాలిడే రోజుల్లో రద్దీని తగ్గించడానికి జనవరి 7, 2025 నుంచి సికింద్రాబాద్, ముజఫర్‌పూర్ మధ్య మంగళవారం నుంచి శుక్రవారం వరకు వీక్లీ ట్రైన్స్ నడవనున్నాయని తెలిపింది.

వీక్లీ స్పెషల్ ట్రైన్ నంబర్ 05293 జనవరి 7 ఉదయం 10:40 గంటలకు ముజఫర్‌పూర్ నుంచి బయలుదేరి జనవరి 8 రాత్రి 11:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అయితే ఈ రైలు జనవరి 14, 28 మధ్య అందుబాటులో ఉండదని తెలిపారు అధికారులు. జనవరి 9 తెల్లవారుజామున 3:55 గంటలకు 05294 నంబర్ గల రైలు బయలుదేరి జనవరి 10 సాయంత్రం 5 గంటలకు చేరుకుంటుంది. అయితే ఈ రైలు జనవరి 16 ,30 తేదీల్లో అందుబాటులో ఉండదు

ఈ రైళ్లు హాజీపూర్, సోన్‌పూర్, పాట్లీపుత్ర, దానాపూర్, అరా, బక్సర్, పండిట్‌లలో ఆగుతాయి. డిడి ఉపాధ్యాయ, ప్రయాగ్‌రాజ్ ఛోకీ, సత్నా, కట్ని, జబల్‌పూర్, నార్సింగ్‌పూర్, పిపారియా, ఇటార్సి, నాగ్‌పూర్, బల్హార్షా, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, కాజీపేట్ స్టేషన్‌ల్లో ఆగును. ఈ ప్రత్యేక రైళ్లలో సెకండ ఏసీ , థర్డ్ ఏసీ,, థర్డ్ ఏసీ ఎకానమీ, స్లీపర్ , జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయి.

# క్రెడిట్ కార్డు హోల్డర్లకు సుప్రీంకోర్టు షాక్.. ఈ తప్పు చేస్తే.. భారీగా ఫైన్ చెల్లించాల్సిందే..




**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డుల వాడకం పెరిగిపోయింది..ఆన్ లైన్,
ఆఫ్ లైన్ షాపింగ్..ఏదైనా బిల్లులు చెల్లించాలన్నా..ప్రతిచోటా క్రెడిట్ కార్డును వినియోగిస్తుంటారు. అయితే క్రెడిట్ కార్డు ఉపయోగిస్తున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.మరీ ముఖ్యంగా క్రిడెట్ కార్డు చెల్లింపు విషయంలో లేకపోతే పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది.

క్రెడిట్ కార్డు చెల్లింపుల విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల పెద్ద నిర్ణయమే తీసుకంది. క్రెడిట్ కార్డు డీఫాల్ట్ పై 30 శాతం కంటే ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని చెప్పింది.

సుప్రీంకోర్టు ఇటీవల క్రెడిట్ కార్డు పెనాల్టీ ఫీజులకు సంబంధించిన పెద్ద నిర్ణయం తీసుకుంది. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (NCDRC) 2008 ఉత్తర్వులను రద్దు చేసింది. (NCDRC) 2008 ఉత్తర్వుల ప్రకారం.. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులో జాప్యంపై బ్యాంకులు కేవలం 30 శాతం వడ్డీ మాత్రమే వసూలు చేయాలి. సుప్రీంకోర్టు ఈ లిమిట్ ను రద్దు చేసింది. క్రెడిట్ కారడు డీఫాల్టర్లనుంచి అధిక వడ్డీని వసూలు చేయడానికి బ్యాంకులకు అనుమతి ఇచ్చింది. దీనర్థం.. క్రెడిట్ కార్డు జారీ చేసే బ్యాంకు 30 నుంచి 50 శాతం వరకు వడ్డీని వసూలు చేయొచ్చు.

విధించినప్పటి నుంచి క్రెడిట్ కార్డు జారీ చేసే అన్ని బ్యాంకులు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ లిమిట్ ను ఎత్తివేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. 30 శాతం లిమిట్ తో క్రెడిట్ కార్డు డిఫాల్టర్ల నుంచి సమర్థవంతంగా వసూలు చేయలేకపోతున్నామని బ్యాంకులు వాదించాయి. వాదనలు విన్న సుప్రీంకోర్టు బ్యాంకులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఇది క్రెడిట్ కార్డు కస్టమర్లకు పెద్ద షాకే..

**ఈ జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు..**

క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యంగా ఉండొద్దు..

బిల్లులు చెల్లించిన తర్వాత మీ బ్యాంకు ఎంత వడ్డీని వసూలు చేసిందో గమనించాలి

సకాలంలో క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లిస్తే CIBIL స్కోర్ కూడా ఫైనాన్షియల్ హెల్దీగా ఉంటుంది.

క్రెడిట్ కార్డు డిఫాల్ట్ మీ క్రెడిట్ స్కోర్ ప్రభావితం చేస్తుంది.

భవిష్యత్తులో బ్యాంకులనుంచి రుణాలు పొందడం కష్టతరమవుతుంది

# 'పీలింగ్స్' సాంగ్ చేయడం రష్మిక మందన్నకు ఇష్టం లేదు: సీపీఐ నారాయణ




**హైదరాబాద్ పెన్ పవర్:** 'పుష్ప-2' సినిమా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా లెవెల్లో విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకు రూ. 1,600 కోట్లు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రంలోని 'పీలింగ్స్' అనే పాట దుమారం రేపుతోంది. ఈ పాటలో హీరోయిన్ రష్మిక మందన్న అందాలను ఆరబోసింది. ఈ సాంగ్ పై సీపీఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'పీలింగ్స్' పాటకు డ్యాన్స్ చేయడం రష్మిక మందన్నకు ఇష్టం లేదని నారాయణ చెప్పారు. డైరెక్టర్ చెప్పడం వల్లే ఆమె డ్యాన్స్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. సినీ పరిశ్రమలో ఎంతో మంది మహిళలు ఆత్మాభిమానాన్ని చంపుకుని పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'పుష్ప-2' సినిమాపై కూడా నారాయణ విమర్శలు గుప్పించారు. క్రైమ్, అశ్లీలత ఉన్న సినిమాలకు ప్రభుత్వాలు ఎందుకు రాయితీలు ఇస్తున్నాయని ప్రశ్నించారు. ఒక ఎర్రచందనం దొంగను హీరోగా చూపించారని మండిపడ్డారు. రూ. 100 టికెట్ ను రూ. 1,000 చేయడం ఎందుకని ప్రశ్నించారు. సినిమా హీరోలు రోడ్ షోలు చేయడం ఎందుకని అడిగారు.

# 12 మంది భార్యలు, 102 మంది పిల్లలు.. 578 మంది మనవలు.. ఆ వ్యక్తి ఈయనే..



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నా దాదాపు దేశాలన్నీ అధిక జనాభాతో బాధపడుతున్నాయి. బహుశా అందుకు కారణం ఇలాంటి వారి వల్లే కావచ్చు. ఉగాండాకు చెందిన ఈ వ్యక్తికి 12 మంది భార్యలున్నారు. వారి ద్వారా ఆయనకు 102 మంది సంతానం కలిగారు. వారికి పెళ్లిళ్లు చేయడం ద్వారా మొత్తంగా 578 మందికి తాతయ్యాడు. వారి పేర్లను గుర్తుంచుకునేందుకు ఏకంగా రిజిస్టర్‌నే నిర్వహించాల్సి వస్తోంది.

102 మంది పిల్లలకు జన్మనిచ్చిన ఆ వ్యక్తి పేరు ముసా హసహ్యా కసేరా. తూర్పు ఉగాండాలోని ముకిజా గ్రామం. ఆయన వయసు ప్రస్తుతం 70 సంవత్సరాలు. ఒక్కో భార్య నుంచి 8, 9 మంది పిల్లల్ని కన్నాడు. ఇప్పుడు తన సంతానాన్ని పెంచేందుకు, వారి కడుపు నింపేందుకు నానా పాట్లు పడుతున్నాడు. 1972లో ముసా తొలి వివాహం చేసుకున్నాడు. అప్పటికి ఆయన వయసు 17 ఏళ్లే. అనంతరం ఒకరి తర్వాత ఒకరిగా మొత్తం 12 మందిని చేసుకున్నాడు. అయితే, ఇంతమందిని చేసుకుంటూ పోయినా వారిని ఎలా పోషించగలనన్న ఆలోచన తనకెప్పుడూ రాలేదని ముసా చెప్పుకొచ్చాడు. 'దిఇండోట్రెక్కర్' అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఈ వీడియోకు ఒక్క రోజులోనే 8.6 లక్షలకు పైగా లైకులు వచ్చాయి.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** బోయినిపల్లి మండలం వెంకట్రావ్ పల్లి వద్ద ఘోర ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఘటనలో కారులో ఉన్న మహిళ మృతి చెందింది. మరొక మహిళ తో పాటు ఇద్దరు అయ్యప్ప స్వాములకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిని వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు క్షతగాత్రులు కరీంనగర్ సమీపంలోని ఎల్ఎండి కాలనీకి చెందిన వారుగా గుర్తించారు. గట్టు బాబు, అశోక్, మంగ, అహల్య నలుగురు వేములవాడ నుండి కరీంనగర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. నుజ్జునుజ్జైన కారు నుంచి మృతురాలను స్థానికులు పోలీసులు అతికష్టం మీద బయటకు తీసారు.

## ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు అని...కూకట్ పల్లి ఎంఎల్ఏ మాధవరం కృష్ణ రావు ధ్వజమెత్తారు..గురువారం ఆయన క్యాంపు కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించారు... శిక్షణ తరగతుల్లో నేర్చుకుంది ఇదేనా..కనీసం ఏం మాట్లాడుతున్నాం అని విజ్ఞత కోల్పోవడం చాలా దురదృష్ట కరమని అన్నారు... సినీ పరిశ్రమ ను చెన్నారెడ్డి తమిళ నాడు నుండి హైదారాబాద్ నగరానికి తీసుకొచ్చారు అని గుర్తు చేశారు...హైద్రాబాద్ మహా నగరంలో సినీ పరిశ్రమ ద్వారా లక్షల మంది ఉపాధి పొందుతున్నారు అని అందరూ మన బిడ్డలే అని దయచేసి ఆంధ్ర..తెలంగాణ అనే భావం తేవద్దు అని హితవు పలికారు..

హైదారాబాద్ నగర ప్రజలు ప్రశాంతత కోరుకొంటున్నారు.

నగర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఏ పార్టీ ఎమ్మెల్యే అయిన మాట్లాడితే ఊరుకునేది లేదు అని...ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు హెచ్చరించారు....

## మహేశ్వరం మైలార్ బై తండాలో దారుణం మహిళను కొట్టి చంపిన భర్త

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మైలార్ బై తండాలో దారుణం.... సంతోషా (25 ) అనే గృహిణి కొట్టి చంపిన భర్త సంతోష్ (30)... కుటుంబ కలహాలతో అదనపు కట్నం కోసం వేధింపులు... మహేశ్వరం పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు... తనకు న్యాయం జరగాలంటూ భర్త సంతోష్ పై క్రిమినల్ అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని బాధితుల డిమాండ్... సంతోష కు ఇద్దరు పిల్లలు భర్త సాడిస్ట్ గా మారి ప్రతిరోజు కొట్టేవాడని బాధితుల ఆరోపణ.... మృతురాలు సంతోషను విచక్షణ రహితంగా కొట్టి చంపాడని భర్త సంతోష్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితుల ఆందోళన... ప్రైవేట్ అంబులెన్స్ అద్దాలను ధ్వంసం చేసిన మృతురాలి బంధువులు మృతురాలు సంతోషను పోస్ట్మాస్టర్ నిమిత్తం హైదరాబాద్ ఉస్మాని యా ఆస్పత్రికి తరలించారు మహేశ్వరం పోలీసులు... అంబులెన్స్ను అడ్డుకున్న బాధితులు నిందితుడైన భర్త సంతోష్ పై అటెం టు మర్డర్ కేసు నమోదు చేసి మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు...

## అమృత్ గూడ గ్రామంలో పెద్ద పులి సంచారం

**హైదరాబాద్ పెన్ పవర్:**సిర్పూర్- మహారాష్ట్ర సరిహద్దు గ్రామ సమీపంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. మహారాష్ట్ర అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం అమృత్ గూడ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై గురువారం పెద్దపులి కనిపించింది.పంట పొలాల నుంచి ఒక్కసారిగా ప్రధాన రహదారి పైకి రావడంతో వాహనదారులు భయాందోళనకు గురైయారు. వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులకు ఆటవాశాఖ అధికారులు పెద్ద పులి పై సమాచారం ఇచ్చారు.

# అల్లు అర్జున్ కు 11 గండం

**హైదరాబాద్ పెన్ పవర్:**

అల్లు అర్జున్ కు నెంబర్ 11 గండం పట్టుకుందని వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అసలు ఈ నెంబర్ 11 గండం ఏంటో ఒకసారి తెలుసుకుందాం..ప్రస్తుతం సినీ ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ కేసు గురించే మాట్లాడుకుంటున్నారు. అల్లు అర్జున్ చేసిన ఒకే ఒక్క తప్పు కారణంగా ఇండస్ట్రీ మొత్తం ఆ బరువు మోస్తుందని ఇప్పటికే స్టార్ హీరోల అభిమానులు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే అల్లు అర్జున్ చేసిన తప్పు చేశారని కొన్ని సిసీ టీవీ పుటేజ్ ను చూస్తే తెలుస్తుంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వల్ల బెనిఫిట్ షోలు తీసివేయడంతో పాటు టికెట్ రేట్లు కూడా పెంచేది లేదు అంటూ తెలంగాణ ప్రభుత్వం బాంబ్ పేల్చింది. ఇక అల్లు అర్జున్ చుట్టు వివాదాలు చుట్టుకున్నాయి. బెయిల్ వచ్చిందని సంతోషపడేలోపు మరొకటి వచ్చి పలకరిస్తుంది. అల్లు అర్జున్ ను వెంటాడుతున్న సమస్యలకు కారణం నెంబర్ 11 అని అంటున్నారు..అల్లు అర్జున్ కు ఒక గండం ఉందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. అల్లు అర్జున్ మే 11 న నంద్యాల శిల్పా రవికి మద్దతుగా ప్రచారం



చేశారు. అప్పటి నుంచి అతన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. మెగా ఫ్యామిలీతో విడిపోయాడు. ఆ తర్వాత ఒక్కో వివాదం అతన్ని వెంటాడుతుంది. ఇక ఇప్పుడు సంధ్య థియేటర్ ఘటన జరిగిన తర్వాత పోలీసులు ఆయన్ను 11 న అదుపులోకి తీసుకున్నారు. నిన్న ఆయన్ను పోలీసులు 11 గంటలకే విచారించారు. ఇవన్నీ చూస్తుంటే 11 గండం నిజమే అని ఆయన ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. ఇక అల్లు అర్జున్ 6వ ఇంట్లో శని ఉన్నాడని. అందుకే ఈ వివాదాలు వస్తున్నట్లు వేణు స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ ను పరామర్శించిన వేణు స్వామి..కలియుగంలో డబ్బు ఎక్కడుంటే రిస్క్ అక్కడ ఉంటుందని తెలిపారు. అది అనుకోకుండా జరిగిన ఒక సంఘటన ఎవరూ కావాలనుకొని చేసింది కాదన్నారు వేణు స్వామి. మార్చి 29 వరకు అల్లు అర్జున్ జాతకం బాలేదు?ఆ తర్వాత బాగుందని వెల్లడించారు వేణు స్వామి. జాతకాలను బట్టి అన్ని జరుగుతాయని కూడా వెల్లడించడం జరిగింది. అంతేకాదు వచ్చే ఏడాది మార్చి 29 వరకు ఇలాంటి వరుస సమస్యలు ఆయనను వెంటాడుతాయని వేణు స్వామి అంటున్నారు.. అంతేకాదు అల్లు అర్జున్ నెక్స్ట్ త్రివిక్రమ్ తో సినిమా చేస్తున్నాడు. ఆ మూవీకి గ్యాప్ తీసుకుంటున్నాడు. మరి మార్చి తర్వాత అయిన అల్లు అర్జున్ కు అంతా సెట్ అవుతుందేమో చూడాలి.

# 8 కోట్లు వసూలు చేసిన మహిళా కానిస్టేబుల్

**హైదరాబాద్ పెన్ పవర్:**

డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, అనంతరం బ్లాక్ మెయిల్ చేస్తూ పలువురిని ముప్పుతిప్పలు పెట్టి దాదాపు రూ. కోటి వరకు దండుకుంది ఓ మహిళా హోం గార్డు. ఏకంగా పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ వ్యవహరించిన తీరు ఆ శాఖకే కళంకం తెచ్చిపెట్టేలా ఉంది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..వేములవాడలో హోంగార్డుగా పనిచేస్తుండగా రాజన్న ఆలయ అనే మహిళ.. అదే జిల్లాలో ఏఈగా పనిచేసి రిటైర్డ్ అయిన శేఖర్తో కొంత కాలం క్రితం పరిచయం పెంచుకుంది. తన భర్త ఆరోగ్యం బాగాలేదని నమ్మబలికి అతని నుంచి రూ. 5లక్షలు వసూలు చేసింది. కొన్ని రోజుల తర్వాత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని శేఖర్ అడిగాడు. దీంతో సదరు హోం గార్డు శేఖర్ ఫొటోలు మార్ఫింగ్ చేసి.. వాటి ద్వారా బ్లాక్ మెయిల్కి దిగింది. దీంతో బాధితుడు వేములవాడ ఠాణాలో డిసెంబర్ 5న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఆ తర్వాత వేములవాడ రూరల్ మండలం అనుపురానికి చెందిన పరశురామ్తో లేడీ హోంగార్డు పరిచయం పెంచుకొని ఇలాగే బ్లాక్ మెయిల్ చేసి రూ.45 లక్షలు కాజేసింది. మోసపోయిన పరశు రాం అక్టోబర్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్లో ఇద్దరు న్యాయవాదులు కలిసి ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్కు పాల్పడుతూ మరో రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో వేములవాడ ఠాణా, హైదరాబాద్లో డిసెంబర్ 3న వేరు వేరు కేసులు నమోదయ్యాయి. మరో ఘటనలో వేములవాడలోని సుభాష్నగర్లో సుజాతతో ఆమె మహిళా కానిస్టేబుల్గా పరిచయం చేసుకున్నది. ఖరీదైన కార్లలో ఆమె దగ్గరికి వస్తూ పరిచయం పెంచుకుని, అప్పుడప్పుడూ రూ.9 లక్షలు అప్పు తీసుకుంది. డబ్బులు అడిగితే రేపు మాపు అంటూ ముఖం చాటేయసాగింది. మోసపోయానని గ్రహించిన బాధితురాలు డిసెంబర్ 11న వేములవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆర్థికంగా ఉన్న పలువురితో పరిచయాలు పెంచుకుని ఈ కిలేడీ కానిస్టేబుల్ రూ. కోటి దాకా లూటీ చేసింది. మొత్తం 8 కేసులు ఆమెపై నమోదయ్యాయి.

# ఏడో పెళ్లి గుట్టురట్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** యువతి డబ్బున్న ఒంటరి పురుషులే లక్ష్యంగా.. ప్రేమ, పెళ్లి పేరిట ఘరానా మోసాలకు పాల్పడింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సజావుగా కాపురం చేసి, ఆనక అవకాశం దొరకగానే ఇంట్లో డబ్బు, నగలతో ఉడాయించేది. ఇలా ఏకంగా ఆరుగురిని పెళ్లి చేసుకుని ఉడ్చేసింది. తాజాగా ఏడో పెళ్లికి రెడీ అవగా పోలీసులకు చిక్కింది. పోలీసుల దర్యాప్తులో ఈ కిలాడీ లేడీ వెనుక పెద్ద ముఠానే ఉన్నట్లు తేలింది. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్ బాందా జిల్లాలో చోటు చేసుకుంది.ఉత్తరప్రదేశ్లోని బండాకు చెందిన పూనమ్ వధువుగా, సంజనా గుప్తా ఆమె తల్లిగా, విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతి పెళ్లిళ్ల పేరయ్యలుగా.. నలుగురూ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతి అనే వ్యక్తులు డబ్బున్న ఒంటి కుర్రాళ్ల వేటలో ఉండేవారు. అలా టార్గెట్ దొరకగానే విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతి రంగంలోకి దిగి ఈడుజోడైన అమ్మాయిని చూపిస్తామని చెప్పి.. తొలుత ఫీజుగా అతని నుంచి రూ.1.5 లక్షలు తీసుకుని.. పెళ్లి జరిపిస్తారు. అనంతరం పూనమ్ భర్త వెంట అత్తింటికి వెళ్తుంది. అవకాశం దొరికేవరకు అతడితో కాపురం చేసి.. ఆనక ఆ ఇంట్లో డబ్బు, బంగారతో ఉడాయించేది. ఈ క్రమంలో తాజాగా త్తరప్రదేశ్లోని బాందా జిల్లాకు చెందిన శంకర్ ఉపధ్యాయ్ అనే వ్యక్తిని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో శనివారం శంకర్కు పూనమ్ను పరిచయం చేసి, అతని నుంచి రూ.1.5 లక్షలు డిమాండ్ చేశారు. విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతిపై అతడికి అనుమానం కలిగింది. దీంతో పూనమ్, సంజనల ఆధార్కార్డులు చూపాలని శంకర్ అడిగాడు. వారు చూపకపోగా తనను చంపేస్థానని బెదిరించారని, తప్పుడు కేసుల్లో ఇరికిస్తామని బెదిరించారు. దీంతో ఆలోచించుకోవడానికి కొంత సమయం కావాలని చెప్పి శంకర్ వారి నుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేయగా అసలు కథ బయటపడింది.వీరిది ఓ రాకెట్ అని, ఇప్పటికే పూనమ్ ఆరు పెళ్లిళ్లు చేసుకుని దొంగతనాలు చేసి తప్పించుకున్నట్లు తేలింది.